ఏమిటి? అటూ ఇటూ చూడటం ఏమిటి?

భగవాన్ స్నేహితుడు ఒకడు తహసీల్దారు అయ్యాడు. తహసీల్దారు తల్లి భగవాన్‌తో "మా అబ్బాయి నువ్వు కలసి చదువుకున్నారు. మా అబ్బాయి ముందు గుమస్తా చేసాడు, తరువాత రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అయ్యాడు, తరువాత తహసీల్దారు అయ్యాడు. పైకి వచ్చేసాడు అంది. మా అబ్బాయి సంఘంలో పేరులోకి వచ్చాడు, చాలా అభివృద్ధిలోకి వచ్చాడు. తహసీల్దారు ఉద్యోగం వచ్చేసింది. నీవు ఎందుకూ పనికిరాకుండా అయిపోయావు. ఈ బూడిద రాసుకునే వాళ్ళతో కలిసిపోయావు. మీ అమ్మ చేసిన పుణ్యం, మీ తండ్రి చేసిన పుణ్యం, మీ తాత చేసిన పుణ్యం ఎందుకూ పనికిరాకుండా ఇలా పరిణమించిందా? మా అబ్బాయి పెళ్ళి చేసుకున్నాడు, మా అబ్బాయి ఉద్యోగం చేస్తున్నాడు, పిల్లలున్నారు, మా అబ్బాయి సంఘంలో తలెత్తుకుని తిరుగుతున్నాడు, ఎంతో గౌరవంగా మా అబ్బాయి ఉంటే, మా అబ్బాయితో చదువుకున్న నీవు ఎందుకూ పనికిరాకుండా ఇలా అయిపోయావా" అని ఏడ్చింది. "మీ అబ్బాయి తహసీల్దారు ఉద్యోగం చేస్తున్నాడు మీ అబ్బాయి పైకి వచ్చాడు, నేను లోపలికి వెళ్ళాను" అన్నారు భగవాన్. తహసీల్దారుగారితో భగవాన్ ఏమన్నారు అంటే "మీ అమ్మ నన్ను చూడటానికి ఒక్కసారే వచ్చింది. ఈ బైరాగి వాడిని ఏమి చూస్తాము అని మళ్ళీ నన్ను చూడటానికి రాలేదు. ఏమి చూస్తాము ఆ బైరాగి వాడిని అనుకొంది. ఒక్కసారే వచ్చింది, చూసింది, ఏడ్చింది, వెళ్ళిపోయింది" అన్నారు. అప్పుడు తహసీల్దారుగారు భగవాన్‌తో "తప్పంతా నీదే, మా అమ్మది ఏమీ తప్పు లేదు" అంటారు. భగవాన్‌ని తిడుతున్నాడు ఆయన. "నువ్వు ఎవరివో మా అమ్మకి తెలియనివ్వలేదు. అందుచేత ఆ మాటలు అన్నీ నీ ముఖం మీద అంది. మా అమ్మకి తెలియనివ్వవలసిన బాధ్యత నీదే. తెలియనివ్వలేదు కాబట్టే, మా అమ్మ నిన్ను అలా అంది. మా అమ్మ నిన్ను అన్ని మాటలు అన్నది నిజమే, కానీ తప్పంతా నీది. నువ్వు ఎవరివో తెలిస్తే మా అమ్మ అలా మాట్లాడదు. తెలియనివ్వలేదు కాబట్టి తప్పంతా నీది. మా అమ్మది తప్పు ఏమీ లేదు. తెలిసుంటే ఆ మాటలు అనదు" అన్నారు. మా అబ్బాయి పైకి వచ్చాడు, సంఘంలో గౌరవం సంపాదించాడు, సంఘంలో కీర్తి సంపాదించాడు, ఒక తాలూకాకి తహసీల్దారు ఉద్యోగం చేస్తున్నాడు అని ఆనందంగా అంటోంది. పైకి వచ్చాడు అని వాళ్ళ అమ్మకి హృదయంలో నిజంగానే సంతోషంగా ఉంటుంది. మీ అబ్బాయి పైకి వెళ్ళిన మాట నిజమే, నేను లోపలికి వెళ్ళాను అన్నారు భగవాన్. అంటే భగవంతుడు లోపలే ఉన్నాడు, నీ హృదయంలోనే ఉన్నాడు అని చెప్పటం.



ఓం నమో భగవతే శ్రీ రమణాయ



# రమణ భాస్కర



వ్యవస్థాపక సంపాదకులు : బి.వి.ఎల్.ఎన్.రాజు

సంపుటి : 23 సంచిక : 2 అక్టోబర్ 2017

రమణ భాస్కర
ఆధ్యాత్మిక మాస పత్రిక

పేజీలు : 20

గౌరవ సంపాదకులు
శ్రీమతి P.H.V. సత్యవతి (హైమ)

చందా
సంవత్సర చందా:రు॥ 150/-
విడి ప్రతి : రు॥ 12/-

చిరునామా
రమణ భాస్కర
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు – 534 265
ప॥గో॥ జిల్లా, ఆం॥ప్ర॥

పబ్లిషర్
సద్గురు శ్రీ నాన్నగారు
శ్రీ రమణ క్షేత్రం
జిన్నూరు – 534 265
☎ 08814 - 224747
9247104551

ఈ సంచికలో....

28-10-1984
జిన్నూరు

ప్రింటర్
శ్రీ భవాని ఆఫ్‌సెట్ ప్రింటర్స్
(దుడే శ్రీను) ఎస్.వి.ఆర్. కాంప్లెక్స్
పాలకొల్లు. 9848716747

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 28-10-1984, జిన్నూరు)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా!

గురువు రక్షకుడు అని ఆచార్యులవారు చెపుతున్నారు. గురువుకి ఇంత ప్రాముఖ్యత ఎందుకు ఇచ్చారంటే, శ్రవణం చేయాలంటే గురువు ఉండాలి. శ్రవణం చెయ్యకపోతే ఏం తెలుస్తుంది? ఈ శరీరంలో ఉండనివ్వండి, ఇంకో శరీరంలో ఉండనివ్వండి, ఇంకో లోకంలో ఉండనివ్వండి, ఆత్మ గురించి నిరంతరం శ్రవణం మననం, శ్రవణం మననం ఉండాలి. కానీ మన దేశంలో డబ్బంతా రాళ్ళకి పోసేస్తున్నారు. గుడులు ఉండవచ్చు. ఒకే ఊరిలో పది గుళ్ళు, ఇరవై గుళ్ళు కట్టేయటం, డబ్బంతా రాళ్ళకే పోసేయటం. రక్షించేవాడు గురువు అని ఆచార్యులవారు ఎందుకు చెపుతున్నారు అంటే గురువు లేకపోతే ఎలా శ్రవణం చేయగలుగుతారు? వినాలి. వినగా వినగా విన్న విషయాలు మననం చేయాలి అనిపిస్తుంది. అసలు వినటమే లేనప్పుడు మననం ఎలా చేస్తారు? లోపల ఉన్న అజ్ఞానం మనిషిని పీడిస్తుంది. కురుపులో ఉన్న చీము బయటకు వచ్చినట్లు, ఈ లోపలఉన్న అజ్ఞానం బయటకి రావాలంటే గురువు సహాయం వలనే రావాలి. అంటే శ్రవణం మననం, శ్రవణం మననం, ఈ రెండూ జీవితంలో విడిచిపెట్టకుండా ఉంటే మీకు అజ్ఞానం బయటకు వచ్చేస్తుంది. ఆత్మ గురించి వినకపోతే మీరు ధ్యానం ఎలా చేయగలరు? తెలుసుకోవాలి అనే బుద్ధి ఎలా కలుగుతుంది? వస్తువు గురించి వినాలి కదా! శ్రవణం చేయటం కూడా చాలా గొప్ప విషయం. రజోగుణం ఎక్కువ ఉంటే, తమోగుణం ఎక్కువ ఉంటే శ్రవణం చెయ్యలేము. ఈ రజోగుణం, తమోగుణం తిన్నగా ఉండనివ్వవు. ఈ రెండు గుణాల వలన మనుషులు పాపాలు చేస్తారు. అసలు

పాపంలో నుంచి బయటపడితేనే కానీ మోక్షం ఎలాగూ రాదు, సద్విషయం వినాలని కూడా బుద్ధి కలుగదు. జిన్నూరులో చాలామంది ఉన్నారు. మరి ఇక్కడ మనం పదిమందే వింటున్నాము. ఇంకా చాలామంది వినటంలేదు ఏమిటి అని మీరు అనుకుంటారు అనుకోండి, అటువంటి భావాలు మీలో ఎవరికన్నా వస్తుంటే మీకు ఆత్మవిశ్వాసం లేనట్టు గుర్తు. రజోగుణం ఎక్కువ ఉంటే, తమోగుణం ఎక్కువ ఉంటే ఆ రెండు గుణాలు ఆత్మ గురించి శ్రవణం చెయ్యనివ్వవు.

మహాత్మాగాంధీగారు ఏమన్నారు అంటే “నేను పాపాన్ని ద్వేషిస్తున్నాను కానీ పాపిని ద్వేషించటం లేదు” అన్నారు. ఎందుకంటే పాపిలో ఉన్న పాపం బయటకువెళ్తే వాడు బాగుపడొచ్చు. అందుచేత మనిషిని ద్వేషించటం లేదు, మనిషిలో ఉన్న పాపాన్ని ద్వేషిస్తున్నాను అన్నారు. మనిషిలో ఉన్న పాపం బయటకు పోతే వాడు బాగుపడతాడు కదా! ఈ పాపం అనేది హృదయంలోనికి ఎలా వస్తుందంటే, రజోగుణం తమోగుణం మనిషిని శాంతిగా ఉండనివ్వవు. మనిషిచేత పాపం చేయించటం, మనిషిని నిరంతరం అశాంతిలో పెట్టి ఉంచటం, ఇది ఈ రెండు గుణాల యొక్క లక్షణం. ఈ గుణాలని ఎత్తి చూపించి, ఈ గుణాలలో ఉన్న దోషాలని చూపించి, ఈ గుణాలను తొలగించటానికి సహాయం చేసేవాడే గురువు. గురువు యొక్క అనుగ్రహం లేకపోతే మీకు మోక్షం కలుగదు. మీరు గ్రంథం చదువుకోవచ్చు, కానీ గ్రంథం యొక్క లోతులు తెలియాలంటే గురువు యొక్క సహాయం లేకుండా మీకు తెలియదు. ఆచార్యులువారు గురువుకి చాలా ప్రముఖస్థానం ఇచ్చి, ప్రధానమైన స్థానం ఇచ్చి చెపుతున్నారు. ప్రపంచంలో ఎక్కడ, ఎవరికి సందేహం వచ్చినా ఆ సందేహం నివృత్తి చేసేవాడే గురువు. వాళ్ళు అమెరికా వాళ్ళు అవ్వవచ్చు, ఇంగ్లాండ్ వాళ్ళు అవ్వవచ్చు, రష్యావాళ్ళు అవ్వవచ్చు. నేను భారతీయులకే చెపుతాను ఇతర దేశస్థులకు చెప్పను అని ఏ గురువు అనడు. ఆచార్యులవారు ఒక మతానికి, ఒక కులానికి, ఒక దేశానికీ కాకుండా జగత్తుకి అంతా గురువు కాబట్టి జగద్గురువు అయ్యాడు.

మనం జ్ఞానం వైపుకి కళ్ళు తెరుచుకోలేకపోవటానికి ఒకటే కారణం, అంతకంతకీ మన మనస్సు ఇరుకు అయిపోవడం. ఇల్లు ఇరుకు అయినా పరవాలేదు కానీ మనస్సు ఇరుకు అవ్వకూడదు. ఇల్లు ఇరుకు అయితే ఏదో ఒక రకంగా సర్దుకోవచ్చు. కానీ మనస్సు ఇరుకు అవ్వటం వలన శ్రవణం చేయలేకపోతున్నాము. పూర్వంకంటే ఇప్పుడు నేరోమైండ్స్ పెరిగిపోయాయి. బాగా కురచ మనసులు, చిన్నచిన్న ఆలోచనలు వచ్చేసాయి. ప్రతీ స్త్రీ ప్రతీ పురుషుడు చేసే పొరపాటు ఇంకొకటి ఉంది, జ్ఞానాన్ని తెలుసుకోవటం కోసం అన్వేషణ





అనుభవించవలసిన సరుకు లోపల చాలా ఉంది.

మమ్మల్ని కంగారు పెట్టేస్తున్నారు, ఆ వారానికి ఆ వారం చాలా గొడవలు పెంచేస్తున్నారు అని మీరు అనుకోవచ్చు. కానీ హృదయంలో ఎన్ని లక్షలాది కోట్లాది వాసనలు ఉన్నప్పటికీ, గడ్డిమేటు ఎంత పెద్దదైనా ఒక్క అగ్గిపుల్లతోటి ఎలా కాలిపోతుందో అదేవిధంగా కోట్లాది జన్మలు తీసుకువచ్చే సంస్కారాలు మీ హృదయంలో ఉన్నప్పటికీ, మీకు జ్ఞానం కలిగితే ఆ జ్ఞానాగ్ని వలన, అన్నీ కాలి బూడిదైపోతాయి. అందుకే భగవంతుడు చెప్పాడు జ్ఞానంతో సమానమైన వస్తువు లేనే లేదు అన్నాడు. ఈలోకంలో కానీ ఇతర లోకాలలో కానీ జ్ఞానానికంటే గొప్పదైన వస్తువు ఎలాగూ లేదు. జ్ఞానంతోటి సమానమైన వస్తువు కూడా లేనేలేదు అన్నాడు. అక్షరమణమాలలో భగవాన్ కూడా చెప్పారు కదా! సత్యజ్ఞానము లేని ఈ జన్మ ఫలమేమి ఒప్పగ రావేల అరుణాచలా! అరుణాచలా జన్మ వచ్చింది, సత్యాన్ని తెలుసుకోకుండా జ్ఞానాన్ని సంపాదించకుండా ఈ జన్మ వదిలేస్తే, నేను ఎందుకు పుట్టినట్లు, ఎందుకు పెరిగినట్లు? వందేళ్ళు బ్రతికినప్పటికీ జన్మ యొక్క ఫలితం లేనట్లే. జ్ఞానాన్ని సంపాదించకుండా ఈ శరీరాన్ని విడిచిపెట్టేస్తే, సత్యాన్ని తెలుసుకోకుండా ఈ శరీరాన్ని విడిచిపెట్టేస్తే వంద సంవత్సరాలు బ్రతికినప్పటికీ దండగే. ఈ శరీరంలోనికి వచ్చిన పని ఏమీ పూర్తి అవ్వనట్లే. మనం ఫెయిల్ అయిపోయినట్లే. మీ అబ్బాయి ఒకటవ తరగతి చదువుతున్నాడు అనుకోండి మంచిదే, రెండవ తరగతికి రానివ్వరా వాడిని? తెలియని విషయాలు తెలుసుకోవటానికి మనం ప్రయత్నం చెయ్యాలి. ఆరోజుకారోజు ఆజన్మకాజన్మ వివేకవంతులం అవ్వటానికి ప్రయత్నం చెయ్యాలి. ఆజన్మకాజన్మ సత్యానికి దగ్గర పడాలి. మీరు దేవుడి గుడికి వెళ్ళండి మంచిదే. నమస్కారం పెట్టుకోండి మంచిదే. అక్కడ నుంచి పైకి ఎదగరా? అక్కడ నుండి బయటకి రారా? భగవద్గీతలో 700 శ్లోకాలు చెప్పాడు కదా. 700 శ్లోకాలలో మీ హృదయంలో ఉన్నాను, మీ హృదయంలో ఉన్నాను అని భగవంతుడు చాదస్తంగా చెప్పాడు కానీ ఫలానా గుళ్ళో ఉన్నానని ఎక్కడైనా చెప్పాడా? ఆయన అడ్రస్ ఇచ్చాడు. ఆయిన అడ్రస్ ఇచ్చినా మనం వెళ్ళనంటే ఏం చేస్తాడు? ఆయన అడ్రస్ కూడా ఇచ్చాడు మనకి ఫలానా చోటుకి రండయ్యా అని. ఇప్పుడు మనం చేసే పనులు ఎలా ఉన్నాయంటే రైల్వే స్టేషనుకి వెళ్ళి మా ఊరికి టికెట్ ఇవ్వండి అని అడిగినట్టుంది. మన ఊరు ఏమిటో వాడికి ఏమి తెలుస్తుంది? ఫలానా ఊరు అని చెపితే టికెట్ ఇస్తాడు. భగవంతుడు కూడా తన అడ్రస్ చెపుతున్నాడు అక్కడికి రమ్మని. హృదయంలో ఉన్నాను అని ఆయన చెపుతూ ఉంటే పైకి చూడటం

ఇక్కడి నుండి ఏ తిరుపతో వెళ్ళాలి అంటే రెండు రోజులు ముందు బట్టలు అవీ సర్దుకుంటారు. కాశీ వెళ్ళాలి అంటే ఇంకా నాలుగు రోజులు ముందు సర్దుకుంటారు. మరి మనం దేహం విడిచిపెట్టి వెళ్ళిపోతున్నాము కదా! అప్పుడు మనం ఎంతకాలం ముందు సర్దుకోవాలి? ఈ దేహం విడిచిపెట్టి వెళ్ళిపోతున్నాము కదా దానికి సర్దుకోనక్కరలేదా? మళ్ళీ తిరిగి ఇంటికి వచ్చేసే ప్రయాణానికే నాలుగు రోజులు ముందు సర్దుకుంటున్నాము. ఈ దేహం విడిచిపెట్టి వెళ్ళిపోతున్నాము మళ్ళీ ఈ దేహంలోకి రాము, మరి ఆ ప్రయాణానికి ఏమీ సర్దుకోవద్దా? అది చిన్న ప్రయాణమా? ఈ చిన్న చిన్న ప్రయాణాలకే, నాలుగు రోజులలో ఇంటికి వచ్చేసే ప్రయాణాలకే మనం సంచులు సర్దుకుంటున్నాము కదా మరి ఆ ప్రయాణానికి మనం సర్దుకోవద్దా. దేవుడు లేని గుడి ఎటువంటిదో ప్రేమ లేని జీవితాలు అటువంటివి. గుడి కట్టి లోపల దేవుడిని పెట్టరనుకోండి, ఆ గుడి ఎటువంటిదో, లోపల ప్రేమ లేకపోతే ఆ దేహాలు కూడా అటువంటివి. భగవంతుడు ప్రేమమయుడు.

మనం నేను నేను అంటున్నాము కదా ఇప్పుడు మనం అనుకునే నేను నిజం అనుకుందాము. మనం అనుకునే నేనే కనుక నిజం అయితే దుఃఖం ఎందుకు వస్తుంది మనిషికి? ఇది అబద్ధం కాబట్టి దుఃఖం వస్తుంది. అబద్ధంలో నుంచి దుఃఖం వస్తుంది కానీ నిజంలోనుంచి దుఃఖం రాదు. ఇప్పుడు ఏవో కొన్ని తలంపులు, కొన్ని విషయాలు జ్ఞాపకం వస్తున్నాయి కదా. వాసనలే తలంపుల కింద వస్తున్నాయి. మీరు ఏమీ కంగారు పడకండి. అప్పుడే వాసనలు అన్నీ ఖర్చు అయిపోయినవి అనుకోకండి. కొన్ని వాసనలు లోపల దాగి ఉంటాయి. లోపల హృదయంలో చాలా సంస్కారాలు ఉంటాయి. ఇప్పుడు ఈ దేహంలో ఎంతవరకు ఖర్చు అవ్వాలో అవి ఇక్కడ తిరుగుతున్నాయి. స్టోరులో కొన్ని ఉంటాయి. ఇప్పుడు పుస్తకాల షాపులో పుస్తకాలు అమ్ముతున్నారంటే షాపులో ఉన్న పుస్తకాలే కాదు ఇంకా గొడౌనులో కూడా ఉంటాయి. ఈ షాపులో ఉన్న పుస్తకాలు ఖర్చు అవుతూ ఉంటే గొడౌనులో ఉన్న పుస్తకాలు తెస్తూ ఉంటారు. అలాగే మన హృదయంలో లక్షలాది సంస్కారాలు లోపల ఉన్నాయి. ఈ శరీరంలో ఖర్చు అవ్వవలసినవే ఇక్కడికి వచ్చి కనబడుతున్నాయి. లోపల సరుకు చాలా ఉంది. ఒకడి పర్సులో డబ్బు ఉందనుకోండి, ఇనప్పెట్టెలో డబ్బు అంతా పర్సులో పెట్టుకోడు. వాడకానికి సరిపడా డబ్బు పర్సులో పెట్టుకుంటాడు. పర్సులో ఎంత డబ్బు ఉందో అంత డబ్బులే ఉన్నట్టు కాదు; మరి ఇనప్పెట్టెలో ఇంకా డబ్బు ఉంటుంది కదా! పర్సులో వాడకానికి సరిపడా పెట్టుకున్నాడు. వాడకానికి సరిపడా వాసనలు ఈ దేహంలోకి తీసుకువచ్చాడు. భవిష్యత్తులో దేహాలు





చెయ్యటం మానేసి ఒక కన్‌క్లూజన్‌కి వచ్చేస్తున్నారు. అంటే మనసులో ఒక ముగింపుకి వచ్చేస్తున్నారు. అంటే మనం మద్రాస్ వెళ్ళాలి అని ప్రయాణం అయ్యాము, ఇక్కడ నుంచి పాలకొల్లు దాకా వెళ్ళి ఆగిపోతే మద్రాస్ వచ్చినట్టా? అంటే మీరు కొద్దోగొప్పో తెలుసుకోవటం, మన పని పూర్తి అయిపోయింది అనుకోవటం. ఏదో రోజూ దీపారాధన చేస్తున్నాము, ఉపవాసాలు చేస్తున్నాము, మన పని పూర్తి అయిపోయింది అనుకొంటున్నాము. అంటే లక్ష్యాన్ని విడిచిపెట్టేసారు, ఒక ముగింపుకి వచ్చేస్తున్నారు. మిమ్మల్ని మీరు తెలుసుకునేంత వరకు జీవితంలో కన్‌క్లూజన్‌కి రాకూడదు. మన మనసుని బాగుచేసుకోవడానికి మనం ఏం ప్రయత్నం చేస్తున్నాము, బుద్ధిని శుద్ధి చేసుకోవడానికి, మనస్సుని శుద్ధి చేసుకోవడానికి మనం ఏం సాధన చేస్తున్నాము అనేది చూసుకోవాలి.

నాకు చర్మం దురద పెడుతోంది నాకు గుండె జబ్బు ఉంది అని డాక్టర్ దగ్గరికి వెళ్ళాము అనుకోండి. చర్మం దురద కంటే ముందు గుండె జబ్బు చూస్తారు. ఎందుచేత అంటే చర్మరోగంతో నాలుగు రోజులు బాధ పడితే పడతారు. ముందు గుండె చూడాలి. అది ఆగిపోతే చనిపోతాడు అని లోపలి అవయవాలకి ఎక్కువ విలువ ఇస్తాడు వైద్యుడు. అలాగే కామన్‌సెన్సుతో మనం చూస్తున్నప్పుడు ఈ దేహం ఇక్కడ పడిపోతుంది, కానీ మనస్సు మనకూడా వస్తుంది. మనకూడా వచ్చే మనస్సుకి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలా, ఇక్కడ పడిపోయే శరీరానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలా? మీరు ఒకటి జ్ఞాపకం ఉంచుకోండి. మీ శరీరానికి ముగింపు ఉంది కానీ జీవితానికి ముగింపు లేదు. ఈ శరీరంలో ఉండే జీవితం ఇంకో శరీరంలో ఉంటుంది అంతే. ఆత్మను తెలుసుకునేంత వరకూ మీ జీవితానికి ముగింపు లేదు. బాడీకి ఎండ్ ఉంది, కానీ లైఫ్ ఈజ్ ఎండ్లెస్. మీ జీవితం ఈ శరీరంలో కొంత కాలం ఉంది, ఇంకో శరీరంలో కొంతకాలం ఉంటుంది. ఇంకో శరీరంలో మరి కొంతకాలం ఉంటుంది. ఏదో కొంతకాలం ఇక్కడ ఉండి, శరీరం పనికిరానప్పుడు ఆ శరీరం నుండి లేచి వెళ్ళిపోతుంటుంది.

అందుకే భగవంతుడు ఈ శరీరాన్ని చొక్కాతో పోల్చాడు. భగవద్గీతలో రెండవ అధ్యాయంలో వాసుదేవస్వామి శరీరాన్ని గుడ్డతో పోల్చాడు. గుడ్డతో ఎందుకు పోల్చాడు అంటే గుడ్డ చిరిగిపోతే మనం బాధపడము, బయటపడేస్తాము. కొత్త చొక్కా కుట్టించు కుంటాము. మీ ఇంట్లో ఎప్పుడైనా గుడ్డలు చిరిగిపోతున్నాయి కదా, నా గుడ్డ చిరిగిపోయింది అని ఎవరైనా ఏడుస్తూ కూర్చున్నారా? ఎవరూ ఏడవడం లేదు. మీ అనుభవంలో చూడండి, గుడ్డ చిరిగిపోతే మన ఇంట్లో ఎవరూ ఏడవటం లేదు. దేహం ఏ విధముగా అయితే

శిథిలం అవుతుందో, గుడ్డ కూడా అలా శిథిలం అయ్యి కొంతకాలం వాడేటప్పటికి పోతుంది. అప్పుడు మనం బెంగ పెట్టుకొంటున్నామా, ఏమన్నా దుఃఖం వస్తుందా? దుఃఖం రావటం లేదు. అందుచేత గుడ్డని ఎంత సహజంగా వదిలేస్తామో, ఈ దేహాన్ని కూడా అంతే సహజంగా వదిలేయమని చెప్పటంకోసం శరీరాన్ని గుడ్డతోటి పోల్చాడు భగవంతుడు. ఈ దేహం గుడ్డతోటి సమానం. మళ్ళీ మనం కొత్త గుడ్డ కొనుక్కుంటాము కదా! అదేవిధంగా ప్రకృతి కూడా మనకి కొత్త శరీరం ఇస్తుంది. దేహానికి అన్నంపెట్టే తల్లితండ్రుల కంటే నీ మనస్సులో ఉన్న అజ్ఞానాన్ని బయటకు తీసే గురువు చాలా ఔన్నత్యం కలవాడు. అదీ ఆచార్యుల వారు చెప్పింది.

మన కూడా వచ్చే దానికి మనం ప్రముఖస్థానం ఇవ్వటంలేదు, విలువ ఇవ్వటంలేదు. కూడా వచ్చే మనస్సు అప్రధానం అనుకుంటున్నాము. స్మశానంలో కాలిపోయే దేహాన్ని ప్రధానం అనుకుంటున్నాము. మన కూడా వచ్చే వస్తువు విషయంలో ఎక్కువ జాగ్రత్త పడాలా, ఏదో నలభై సంవత్సరాలు, యాభై సంవత్సరాలు ఈ భూమి మీద ఉండి పడిపోయేవస్తువు విషయంలో మనం ఎక్కువ జాగ్రత్త పడాలా? మనం తినే తిండి విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటామో, మనం చెవులతో వినే విషయాలలో, కళ్ళతో చూసే విషయాలలో అంత జాగ్రత్తగా ఉంటే జ్ఞానం వచ్చేస్తుంది. మనం తినే తిండి విషయంలో ఎంతోకొంతజాగ్రత్తగా ఉంటున్నాము కదా. అలాగే కళ్ళతో చూసే విషయాలు, చెవులతో వినే విషయాలు కూడా తిండే, ఆ విషయాలలో కూడా మనం జాగ్రత్తగా ఉంటే మనకి జ్ఞానం వచ్చేస్తుంది. మనం ఏమి చేస్తున్నాము అంటే అనవసరమైన విషయాలు అన్నీ చూడటం, అనవసరమైన విషయాలు అన్నీ వినటం, ఇవన్నీ హృదయంలోకి వెళ్ళిపోవటం మళ్ళీ వాటిని బయటకు తీసుకొని రావటం, ఇవన్నీ హృదయంలోకి వెళ్ళటం తేలిక, బయటకు తెచ్చుకోవటం కష్టం. రోగం రావటం తేలిక. దానిని పోగొట్టుకోవటం కష్టం. ఇవన్నీ బయటకు తోలాలి అంటే సాధన పేరు మీద కష్టపడవలసి వస్తుంది. ఒక పట్టాన పోతాయా, అంత తేలికగా పోతాయా అవి! ఎంతో కష్టపడితేనేగానీ అవి బయటకు వెళ్ళవు.

మనం కళ్ళతో చూసే విషయాలు, చెవులతో వినే ప్రకృతి విషయాలు లోపలికి వెళ్ళి ఏంచేస్తున్నాయి అంటే, అసలు ఆత్మ అనేది ఒకటి లేదు అనిపిస్తున్నాయి. భగవంతుడు చెప్పే మాటలు అన్నీ అబద్ధాలు, అసలు ఆత్మ అనేది ఒకటి లేదు. దేవుడు అనేవాడు లేడు అని మన లోపలికి వెళ్ళే విషయాలు మనచేత అనిపిస్తున్నాయి. అవి ఎంతవరకు మనల్ని పాడు చేసాయి అంటే లోపల ఉన్న ఆత్మ గురించి తెలుసుకోవడానికి సాధన చెయ్యటం మాట అటుంచండి, అసలు మరణం లేని ఆత్మ, శాశ్వతం అయిన ఆత్మ, మనకి శాంతి కలుగచేసే





ఆగదు. కొంతమంది అంటుంటారు మాకు చాలా కష్టాలు వస్తున్నాయండి అని. కొంతమంది అంటుంటారు మాకు రోజులు బాగానే వెళ్ళిపోతున్నాయి అని. ఏదో ఒకటి రావటం కోసమే మనకి దేహం వచ్చింది. కేవలం అన్నం తినటానికే దేహం వచ్చిందా? కేవలం కాఫీ తాగటానికే దేహం వచ్చిందా? ఏదో కష్టమో, సుఖమో అనుభవించటానికి దేహం వచ్చింది. కర్మలేకపోతే దేహం ఎందుకు వస్తుంది? అసలు ఏమి కర్మ లేదు అనుకోండి మనకు దేహం ఎందుకు వస్తుంది? మీ మనస్సు యొక్క లక్ష్యం అంతా ఆత్మవైపు ఉండాలి. ప్రారబ్ధం వైపు ఉండొద్దు. ప్రారబ్ధం ఎవరికి? అహంకారానికి ప్రారబ్ధం. ఆత్మకి ప్రారబ్ధం ఏంటి? మీ కర్మ అంతా మీ అహంకారానికే. ఆత్మకి ఏమీ సంబంధం లేదు. దుఃఖం ఎవరికి? అహంకారానికే. మీరు అహంకారం కాదు కదా! సంతోషించేది అహంకారమే. దుఃఖపడేది అహంకారమే. మనం అహంకారం కాదు. భగవంతుడు గీతలో మీరు అహంకారం అని చెప్పాడా? ఆత్మ అని చెప్పాడా? మీరు ఆత్మ అని చెప్పాడు. కర్మ, దుఃఖం, సంతోషం అన్నీ అహంకారానికే. భగవంతుడు మీరు అహంకారం అని చెప్పలేదు, ఆత్మ అని చెప్పాడు. మీరు నిజంగా అహంకారం అనుకోండి, అహంకారం అని చెప్పేవాడు కదా! అబద్ధం చెప్పవలసిన పని ఏంటి ఆయనకి? ఇది మీరు అర్థం చేసుకోవాలి. గురువు యొక్క అనుగ్రహం లేకపోతే, ఈశ్వరుడి యొక్క అనుగ్రహం లేకపోతే పెద్ద పెద్ద వాసనలే కాదు, ఒక్క చిన్న వాసనా బయటికి రాదు. గురువు యొక్క ప్రేమలో, ఈశ్వరుడి యొక్క ప్రేమలో అవి కరిగి బయటికి రావాలి కానీ మన సొంత ప్రయత్నాల వలన, సాధనల వలన వాసనల్ని పోగొట్టుకోలేము.

ఏకాంతవాసం చెయ్యగలిగితే మంచిదే. సహవాసాలు మాత్రం జాగ్రత్తగా చూసుకోవాలి. చదువుకునే పిల్లలు కూడా చాలామంది పాడైపోవడానికి కారణం సహవాసాలే. అసలు ముందు పాఠాలు చెప్పవలసింది బళ్ళో చదువుకునే పిల్లలకి కాదు, పిల్లల తల్లితండ్రులకి పాఠాలు చెప్పాలి. పిల్లలని ఎలా పెంచాలో, ఎలా చదివించాలో అని ముందు పిల్లల తల్లితండ్రులకి పాఠాలు చెప్పి తరువాత పిల్లలకి పాఠాలు చెప్పాలి. మీరు ఇంటిలో ఒంటరిగా ఉన్నపుడు మీ మనస్సు శాంతిగా ఉండటం లేదనుకోండి, అశాంతిగా ఉంటున్నారు అనుకోండి, లోపల మీకు రజోగుణం ఉన్నట్టు గుర్తు. రోగం ఏదో తెలియటం కోసం చెపుతున్నాను. రజోగుణం ఉన్న మనిషికి శాంతి ఉండదు. పోనీ శాంతి లేకపోతే అలాపడి ఉంటే పర్వాలేదు మళ్ళీ పాపం చేయిస్తుంది. ఒకటి లోపల శాంతి ఉండనివ్వదు మళ్ళీ ఇంద్రియాలచేత పాపం చేయిస్తుంది. ఈ దేహం శవమే. ఈ దేహం శవమే అయినప్పటికీ దీనిచేత పాపం చేయించేది పుణ్యం చేయించేది గుణాలు. ఏవండీ మీరు

కూడా నోరు ఉంది కదా! ఏమిటి నేను ఇంతకాలం నుంచి ఇక్కడ ఉంటున్నాను కదా, నన్ను బయటికి తీసుకుపోవటం ఏమిటి, ఇదేమన్నా బాగుందా అని అడగవచ్చును కదా!

దేహమే శవం, ఈ దేహానికి నోరు ఉంది మాట్లాడవచ్చును కదా? ఇది మీరు బాగా అర్థం చేసుకోండి. మీరు చెప్పేడు మాటలు వినవద్దు. మీకు బుర్రలు లేవా? కేవలం మీరు చెప్పేడు మాటల మీదే బ్రతుకుతామంటే భగవంతుడు మీకు బుర్ర ఎందుకు ఇచ్చినట్లు? తలకాయ ఎందుకు ఇచ్చాడు? అందరికీ తలకాయలు ఉన్నాయి కదా. వాళ్ళు చెప్పారండీ వీళ్ళు చెప్పారండీ మా పక్కింటివాళ్ళు చెప్పారండీ, అంటే మీ తలకాయ ఏమైయింది? వాళ్ల తలకాయల మీద మీరు ఎంతకాలం బతుకుతారు? వాళ్ల తలకాయ ఏదో చెప్పింది అనుకోండి మీ తలకాయ పనిచేయదా ఇక? మనకి తలకాయ ఉంది కదా? ఏవండీ నన్ను ఎందుకు కాలుస్తున్నారు అని ఈ శరీరం అడగదు. మరి శరీరమే నేను అంటున్నారు కదా అందరూ, మరి ఎందుకు అడగదు? దెబ్బలాడాలి కదా! నన్నిలా కాల్చేస్తున్నారు ఏంటి అని పేచీ పెట్టుకోవాలి కదా! మరి ఎందుకు పేచీ పెట్టదు అది? దేహాన్ని నేను అంటున్నాము కానీ దేహం నేను అని అనటంలేదు. దేహం నాది అని నేను అంటున్నాను. దేహం నేను అని ఇప్పుడు కూడా అనటం లేదు, అది గుర్తించాలి మీరు. మీకు శవం ఉదాహరణ ఎందుకు చెప్పానంటే ఇప్పుడు కూడా అది నేను అనటం లేదు పాపం. నాది అని నేను అంటున్నాను. అంటే ఏంటి? నేను వేరు, దేహం వేరు అని ఇక్కడే తెలిసిపోతోంది కదా! మరి దేహం పోయినప్పుడు నేను ఎలా పోతాను? దేహం నేను అని అనటం లేదు. దేహం నాది అని నేను అంటున్నాను. అంటే దేహం నేను కాదని తెలుస్తోంది కదా! సింపుల్ విషయం. అప్పుడు దేహం పోయినప్పుడు నేను పోను కదా! దేహమే నేను అయితే అది తిరగబడాలి కాల్చేటప్పుడు. అయితే దేహం నాది అని లోపల ఆత్మ చెపుతోందా, అహంకారం చెపుతోందా? అహంకారమే చెపుతోంది. దేహం నాది అని అహంకారం చెపుతుంది కాబట్టి దేహాన్ని పొగుడుతుంటే దానికి సంతోషం వస్తుంది. దేహాన్ని తిడితే దుఃఖం వస్తుంది. దేహం నేను అనుకుంటున్నాను కాబట్టి ఈ దేహాన్ని పొగిడితే సంతోషం, తిడితే దుఃఖం వస్తుంది. దేహానికి రాదు సంతోషం, దుఃఖం. దేహం నేను అనుకునే నాకు దుఃఖం వస్తుంది. దేహం నేను అనుకునే నాకు సంతోషం వస్తుంది. ఈ దేహానికి రావటం లేదు. ఆ గోడ ఎంతో ఈ దేహం అంతే. దేహాన్ని స్మశానంలో కాల్చినప్పుడు మీ దేహం యొక్క చరిత్ర ముగిసిపోతుంది. కానీ మీ చరిత్ర ముగియదు. మీ దేహానికి సంబంధించిన చరిత్ర స్మశానంతో ఆగిపోతుంది ఆ గంటతోటి, కానీ మీ దేహం లోపల ఉన్నవాడి చరిత్ర





ఆత్మ, లోపల ఒకటి ఉంది అని మర్చిపోయే స్థితికి మనల్ని తీసుకొని వచ్చేసాయి. లోపల ఆత్మ ఒకటి ఉంది. ప్రయత్నం చేసి దానిని తెలుసుకోవాలి అనే విషయం కూడా మనం మరిచిపోయాము దానికి కారణం ఏమిటి అంటే ప్రకృతి మనుషులతో స్నేహాలు.

సోదరమహాశయులారా! మీకు ఒక చిన్న విషయం చెపుతున్నాను. ఇట్ రిక్వైర్స్ ఎ గ్రేట్ కరేజ్, దీనికి గొప్ప ధైర్యం ఉండాలి. ధైర్యం లేకపోతే మీరు ఏమీ చెయ్యలేరు ఈ ఫీల్డులో. మీకు మొదటిమాట, మధ్యమాట, చివరిమాట ఏమిటి అంటే ఈ ఆధ్యాత్మిక రంగంలోకి వచ్చినవారికి విపరీతమైన ధైర్యం ఉండాలి, ధైర్యం లేకపోతే మీరు చెయ్యగలిగింది ఏమీ లేదు. ఒకటి జ్ఞాపకం ఉంచుకోండి, మనం ఈ భూమి మీదకి ఏకాంతంగా వచ్చాము. ఈ భూమిని విడిచివెళ్ళేప్పుడు ఏకాంతంగా వెళ్ళాలి. ఏకాంతంగా ఉండటానికి మీకు ఎందుకు భయంవేస్తోంది? ఇది కామన్‌సెన్స్ పాయింట్. మీరు పుస్తకాలు ఏమి చదవనక్కరలేదు. మనం ఈ భూమి మీదకి వచ్చేటప్పుడు ఏమన్నా పదిమంది కలిసివచ్చామా? భూమిని వదిలేటప్పుడు పది మంది జతరారు. కానీ మనం ఇక్కడ ఉన్నప్పుడు మాత్రం మనకి పదిమంది జత ఉండాలి. కారణం ఏమిటి? భయం. మీకు ఒంటరిగా ఉండటానికి మిమ్మల్ని చూసి మీకు భయం వేస్తుంటే, ఇంక మీకు సాధన ఏమిటి? భగవంతుడిని తెలుసుకోవటం ఏమిటి? గురువు చెప్పింది ఏమి వినగలరు మీరు? మీరు రోజూ ఒక గంట ఏకాంతంగా కూర్చోండి అని నేను చెపుతూ ఉంటే మీరు ఏకాంతంగా ఒకగంట కూర్చోవటానికి మీకు భయం వేస్తుంటే, ఇంక ఆత్మను తెలుసుకోవటం ఏమిటి? ఆత్మ ఒకటిగా ఉందా? రెండుగా ఉందా? ఒకటిగానే ఉంది. మరి ఒకటిగానే ఉన్న ఆత్మ, మీరు ఒకటిగా ఉంటే తెలుస్తుందా? పదిమందిని వేసుకొని కూర్చుంటే తెలుస్తుందా? నిజం అనేది ఒకటిగా ఉందా రెండుగా ఉందా? నిజం ఒకటిగానే ఉంది, అబద్ధం పదిగా ఉండ వచ్చు, ఇరవైగా ఉండవచ్చు, వందగా ఉండవచ్చు. కానీ నిజం మటుకు పదిగా ఉండదు ఇరవైగా ఉండదు, ఒకటిగానే ఉంటుంది. అంటే మీరు ఒంటరిగా ఉండటానికి అలవాటు అవ్వలేదు ఇంకా, ఏకాంత జీవితానికి అలవాటు పడలేదు ఇంకా. ఏకాంతంగా కూర్చొంటే మీకు భయంవేస్తుంది. మనం కబుర్లు చెప్పకోవటానికి కాలక్షేపం చెయ్యటానికి ఎవరు వస్తారు అని ఎదురు చూస్తారు. లేకపోతే మనం వెళ్ళి ఎవరితోనయినా కబుర్లు చెబుదామా అనుకుంటాము. ఆత్మ దగ్గరకి మిమ్మల్ని తీసుకొని వెళ్ళటానికి చేసే ప్రయత్నం తప్పించి గురువు ఇంకో డెస్టినేషన్ మీకు చూపించకూడదు. మీకు ఆత్మను విడిచిపెట్టి మిగతా గమ్యస్థానాలు ఏ గురువు అయినా చూపిస్తుంటే, వాడు అబద్ధం అయిన గురువే కాని నిజమైన గురువు కాదు.

ఎందుచేత మీరు అలా చెబుతున్నారు అని అడగవచ్చు. ఆత్మ తప్పించి ప్రతీదీ అబద్ధమే. ఆత్మను విడిచిపెట్టి మిగతా సబ్జెక్టువైపు మీ మైండుని డైవర్ట్ చేస్తుంటే, ఆయన నిజమైన గురువు కాదు. ఎందుచేతనంటే ఆత్మ ఒక్కటే నిజం.

సోదరమహాశయులారా! వినయం లేనివాడికి మటుకు జ్ఞానం రాదు. మంగలివాడి దగ్గర తలవంచుతారు. ఏమీ సిగ్గుపడరు. కానీ గురువు దగ్గర తల వంచటానికి అందరికీ సిగ్గే! చాలామంది గురువుకి దూరం అయిపోవటానికి కారణం గర్వం. వినయం లేని మనిషి గురువు దగ్గరకి రాలేడు. గురువు చెప్పింది వినలేడు, గురువుని గౌరవించలేడు. ఎవరికి అయితే పరిపూర్ణమైన వినయం ఉందో, పూర్తిగా విరగకాసిన చెట్టు ఎలా అయితే ఒంగి ఉంటుందో అలా ఎవరి మనస్సు అయితే ఒంగి ఉంటుందో, ఎవరి మనస్సు అయితే పల్చగా ఉంటుందో, ఎవరికి అయితే పూర్వపుణ్యం అధికంగా ఉందో, వాడికే గురువు పట్ల శ్రద్ధ, భక్తి కలుగుతుంది కానీ, గర్వం ఉన్నవాడికి అహంకారం ఉన్నవాడికి గురువు మీద ప్రేమ కలుగదు. వినయం కనుక లేకపోతే మీకు జ్ఞానం రాదు, కారణం ఏమిటి? వినయం లేనివాడు గురువు చెప్పింది శ్రవణం చెయ్యలేడు.

ఇక్కడికి వచ్చి మీరు కూర్చుంటారు అనుకోండి, మాటవరసకి ఎవరైనా మిమ్మల్ని విమర్శిస్తున్నారనుకోండి, అహంకారం ఉబ్బటం కోసం మిమ్మల్ని విమర్శిస్తున్నారా, వాళ్ల సంతోషం కోసం మిమ్మల్ని విమర్శిస్తున్నారా, లేకపోతే మీరు బాగుపడటం కోసం మిమ్మల్ని విమర్శిస్తున్నారా? వాళ్ల సంతోషం కోసం కనుక మిమ్మల్ని విమర్శిస్తుంటే దానికి మీకు భయం వేస్తుంటే ఇంక మీకు జ్ఞానం ఏం కలుగుతుంది? మనిషిలో విమర్శలు రెండు రకాలు. నేను మిమ్మల్ని విమర్శిస్తున్నాను అనుకోండి. మీరు బాగుపడటం కోసం విమర్శిస్తున్నానా, నా సంతోషం కోసం విమర్శిస్తున్నానా? మీరు బాగుపడటం కోసం నేను మిమ్మల్ని విమర్శిస్తుంటే మంచిదే. నా సంతోషం కోసం మిమ్మల్ని విమర్శిస్తుంటే, ఈ విమర్శలు కనుక మీరు పట్టించుకొంటే ఇంక మీకు జ్ఞానం కలుగదు.

డాక్టర్‌గారు బ్లైండ్ ఫెయిత్ గురించి ఒక ప్రశ్న అడిగారు "దేవుడు మీదగాని, గురువు మీదగాని గుడ్డి విశ్వాసం ఉన్నా సరిపోతుంది కదా!" అని. ఈ మాట మీకు కూడా ఉపయోగపడుతుంది అని చెపుతున్నాను. ప్రపంచములో అన్ని దేశాలలో ఈ మాట వాడుతున్నారు. కానీ మీ మనస్సులో ఒక విషయం ఉంచుకోండి. అసలు విశ్వాసం అన్న మాటలోనే ఎంతోకొంత గుడ్డితనం ఉంటుంది. నూటికి నూరుపాళ్ళు రీజనుకి కనుక వస్తువు అందుతూ ఉంటే అసలు విశ్వాసం అక్కరలేదు. మీకు నూటికి నూరుపాళ్లు ఒక విషయం





ఉన్న మనిషి ప్రపంచంలో ఉన్న ఏ వస్తువు నాది కాదు అనుకుంటాడు. కర్మమార్గంలో ఉన్న మనిషి ప్రపంచం అంతా నా ఇల్లే అనుకుంటాడు. మనం దానికీ చెందం, దీనికీ చెందం! మీ అనుభవంలో చూడండి, మనం అలాగా అనుకోలేము, ఇలాగా అనుకోలేము. గురువు చాలా గొప్పవాడు అని ఆచార్యులవారు చెపుతున్నారు. ఈ రోజు సబ్జక్టు అది. నిజమైన గురువు ఎవరంటే మీలో ఉన్న ఆత్మే నిజమైన గురువు. మీలో సుఖస్వరూపంగా ప్రకాశిస్తున్నది, ఎల్లప్పుడూ, ఎల్లకాలం ఉండేది చెడనటువంటిది అది. దేహం చెడిపోతే అది చెడదు. ఈ దేహానికి రోగం వస్తే ఈ దేహం లోపల ఉన్న ఆత్మకి రోగం రాదు. ఈ దేహం కాలిపోతే దేహం లోపల ఉన్న ఆత్మ కాలదు. భౌతికదేహానికి ఆత్మకి ఎట్టి సంబంధం లేదు. అసలు మీలో ఉన్న ఆత్మే మీకు నిజమైన గురువు. బయట గురువు చేసే సహాయం ఏమిటంటే, మీ లోపల ఆత్మ అనేది ఒకటి ఉన్నదనీ, దానిని తెలుసుకోవటం కోసం మీ బుద్ధిని అటు తిప్పుతాడు. అటు ఎప్పుడైతే తిప్పాడో అప్పుడు మీలో ఉన్న ఆత్మే నిజమైన గురువు కాబట్టి అది మిమ్మల్ని లోపలకి లాక్కుంటుంది. మన ఆత్మే మన గురువు.

సోదరమహాశయులారా! మనం నేను నేను అంటున్నాము. ఈ నేను అబద్ధమైన నేనా, నిజమైన నేనా? అందరం నేను నేను అని అంటున్నాము కదా! నేను అనేది ఎవరు? ఆత్మా, అహంకారమా? ఇప్పుడు మనం నేను, నేను అంటున్నాము కదా, ఆ నేను అబద్ధం. దానిని పెంచుకుంటే నష్టపోతాము. తగ్గించుకుంటే లాభము పొందుతాము. ఇది ఒక్కటే జ్ఞాపకం ఉంచుకోండి. మీకు చివరిసారిగా చెపుతున్నాను. ఇప్పుడు మనం ఏ నేనును అయితే నేను అనుకుంటున్నామో, ఆ నేనుని అలంకరించటం కోసం మనం ప్రయత్నం చేస్తున్నాము. ఈ నేను గొప్పతనం కోసం మనం ప్రయత్నం చేస్తున్నాము., ఈ నేనుని అభివృద్ధి చేయటం కోసం మనం ప్రయత్నం చేస్తున్నాము. కానీ మనం అనుకునే ఈ నేను నూటికి నూరుపాళ్ళు అబద్ధం. ఇది అహంకారం. మనం అనుకొనే నేను ఆత్మ కాదు, అహంకారం. ఈ నేనుకి సంసారం ఒకటి కావాలి. ఈ నేనుకి దేహం ఒకటి కావాలి. ఈ నేనుకి అబద్ధాలు కావాలి. ఈ నేనుకి సమాజం కావాలి. వీటన్నిటితోపాటు ఒక దేవుడు కూడా కావాలి. ఈ నేనుకి సమాజం కావాలి. సృష్టికావాలి. సూర్యుడు కావాలి, చంద్రుడు కావాలి, లోకం కావాలి, అన్నీ ఈ నేనుకే కావాలి. శరీరం ఒకటి ఉండాలి ఈ నేనుకి. ఈ దేహం నాది నాది అని మనం అంటున్నాము కానీ, దేహం ఎప్పుడైనా నేను నేను అంటుందా? ఈ చిన్న విషయం మీరు అర్థం చేసుకోండి. స్మశానంలో కాల్చేసేటప్పుడు అయినా, ఏమిటి నన్ను అన్యాయంగా కాల్చేస్తున్నారు అని అడుగుతుందా? నోరు ఉంది కదా దానికి, శవానికి

చంపేస్తారు. ఈ శరీరం ఇక్కడ ఎలాగూ పోతుంది, మంచి గుణాలు ఎప్పుడైతే చచ్చిపోయాయో, రాబోయే జన్మలు నికృష్టమైన నీచమైన జన్మలు వస్తాయి. అటువంటి జీవులని ఇసుక విసిరేసినట్టు, నికృష్టమైన జన్మలలోనికి నా చేతులతో విసిరేస్తాను అన్నాడు పదహారవ అధ్యాయంలో భగవంతుడు వాసుదేవస్వామి.

ఏకాంతవాసం మంచిదే. మీరు ఎప్పుడూ ఏకాంతవాసంలో ఉండగలరా? ఉండలేరు. అందుచేత సహవాసం కూడా మంచిదే. ఏకాంతవాసంగా ఉండటం కష్టమే. ఉపవాసం ఉండటం కష్టమే. ఉపవాసాలు, ఏకాంతవాసాలు ఒక ప్రక్కన పెట్టండి. పోనీ సహవాసాలు అయినా మంచి సహవాసాలు జాగ్రత్తగా చూసుకోండి. స్నేహాలకి ఏముందండీ, మనకి వాళ్ళకి సంబంధం ఏముంది? ఏదో కొంతకాలం స్నేహాలు చేస్తాం, మళ్ళీ విడిపోతాం. దానిది ఏముంది అని అనుకోకండి. దాని వలన విషం వస్తుంది. స్నేహాల విషయంలో బహుజాగ్రత్తగా ఉండండి. మొహమాటాలు పడొద్దు. కొన్ని మొహమాటాలు తెగకపోతే ఈ సంసారానికి నష్టం, ఈ దేహానికి నష్టం. "మీ వస్త్రాలకంటే మీ దేహం, మీ దేహానికంటే మీ జీవుడు, మీ జీవుడికంటే మీ ఆత్మ విలువైనవి కాదా? గొప్పవి కాదా?" అంటాడు ఏసు. మీ దేహం కోసం వస్త్రాలని విడిచిపెట్టండి. మీ దేహం యొక్క ఆరోగ్యం కోసం ఏ బట్ట బాగుంటే ఆ బట్టలు కట్టుకోండి. మీ మనస్సు యొక్క ఆరోగ్యం కోసం ఏ తిండి బాగుంటే ఆ తిండే, అంటే సత్వగుణం తిండే తినండి. అలాగే ఆత్మను తెలుసుకోవటం కోసం మంచి గుణాలను మనస్సులో అలవర్చుకోమని చెప్పటం కోసం, మీ వస్త్రాలకంటే మీ దేహాలు, మీ దేహాలకంటే మీ మనస్సులు, మీ మనస్సులకంటే మీ ఆత్మ గొప్పవి కావా అన్నాడు ఏసు. కొన్ని కొన్ని బట్టలు కట్టుకుంటే చర్మవ్యాధులు వస్తాయి. శరీర సుఖం కోసం ఆ బట్టలు వదిలెయ్యాలి. శరీరానికి చర్మవ్యాధులు వచ్చినా సరే ఆ బట్టలే కట్టుకుంటాను అంటే, అందంగా ఉన్నాయి అంటే, శరీరం పాడవుతుంది. మీ వస్త్రాల కంటే మీ దేహాలు, మీ దేహాలకంటే మీ మనస్సులు, మీ మనస్సుల కంటే మీలో ఉన్న సత్యాత్మ, స్వర్గరాజ్యం ఎక్కువ కాదా! శాస్త్రాలు ఏం చెప్పాయంటే, నీ గ్రామం యొక్క క్షేమం కోసం నీ కుటుంబం యొక్క క్షేమాన్ని విడిచిపెట్టు, నీ దేశం యొక్క క్షేమం కోసం నీ గ్రామం యొక్క క్షేమాన్ని విడిచిపెట్టు, ప్రపంచం యొక్క క్షేమం కోసం నీ దేశం యొక్క క్షేమాన్ని విడిచిపెట్టు, ఆత్మని నీవు తెలుసుకోవటం కోసం నీ స్వరూపాన్ని తెలుసుకోవటం కోసం ఊరు కాదు, దేశం కాదు, అవసరమైతే ప్రపంచాన్ని విడిచిపెట్టు.

ప్రపంచములో ఉన్నవి రెండే మార్గాలు - జ్ఞానమార్గం, కర్మమార్గం, జ్ఞానమార్గంలో





హేతువాదానికి అందుతుంటే, మీకు అక్కడ విశ్వాసంతో పని ఏముంది? అసలు నమ్మకంలోనే ఎంతోకొంత గుడ్డితనం ఉంది. నూటికి నూరుపాళ్ళు తెలుస్తున్నప్పుడు విశ్వాసంతో పనిలేదు. రమణమహర్షిగారు ఉన్నారు అనుకోండి, ఆయనకి విశ్వాసం అక్కరలేదు, ఆయన ఎవరో ఆయనికి తెలుసు కాబట్టి. మనం ఎవరమో మనకి తెలియదు కాబట్టి, మనకి గురువు మీదో దేవుడు మీదో కొంత విశ్వాసం కావాలి. విశ్వాసం అన్న శబ్ధం వచ్చినప్పుడే అందులో తప్పనిసరిగా ఎంతో కొంత గుడ్డితనం ఉంటుంది. వస్తువు మీకు అనుభవంలో లేనప్పుడు ఫెయిత్ కావాలి. వస్తువు మీకు అనుభవంలో ఉంది అనుకోండి, మీకు ఫెయిత్ అవసరంలేదు. మనలో పాపం ఉందని చెప్పటానికి ఒకటే గుర్తు. ప్రకృతిలో జరిగే గొడవలు తెలుసుకోవాలి అని మన మనస్సు ఎంతో తహతహలాడుతుంది ప్రకృతిలో ఏమి జరుగుతోంది, ఆ దేశంలో ఏమి జరుగుతోంది, ఈ దేశంలో ఏమి జరుగుతోంది అని. కానీ తన మూలాన్ని, అంటే మనస్సు యొక్క మూలాన్ని తెలుసుకోవటం కోసం అదేమీ ప్రయత్నం చెయ్యదు. ఇదే పాపదోషం. నాలో పాపం ఉందా లేదా అని ఇంకో మనిషిని వెళ్ళి అడగక్కర్లేదు. మీరు ఎక్సరే కూడా తీయించుకోనక్కర్లేదు. మిమ్మల్ని మీరు తెలుసుకునే ప్రయత్నం మానేసి ఊరిలో ఏమి జరుగుతోంది, దేశంలో ఏమి జరుగుతోంది అని అస్తమానూ మీ మనస్సు అన్వేషిస్తుంటే, మీలో పాపం ఉన్నట్లే. జగత్తులో విషయాలపట్ల మీ మనస్సు కుతూహలంగా అటు వెళ్తుంటే మిమ్మల్ని మీరు తెలుసుకోవటానికి మీ మనస్సు ప్రయత్నం చెయ్యకపోతే, మీ మనస్సులో దోషం ఉన్నట్లే, పాపం ఉన్నట్లే. ఉదాహరణకి, మన లక్ష్మి లోకంలో అన్ని విషయాలు తెలుసుకుంది, అన్ని విషయాలు నేర్చుకుంది అనుకోండి, కానీ ఆవిడ ఎవరో ఆవిడ స్వరూపం ఏమిటో ఆవిడకి తెలియదు అనుకోండి, ఏమి తెలియనట్లే లెక్క. ఎందుచేతనంటే అవి అన్నీ అబద్ధం కాబట్టి. ఆత్మ తప్పించి ప్రతీదీ అబద్ధం కాబట్టి, ఆత్మ కాని సబ్జక్టులు ఎన్ని నేర్చుకున్నప్పటికీ మీకు ఏమీ తెలియనట్లే లెక్క. ఎందుచేత అంటే అవి అన్నీ ఫాల్స్ కాబట్టి. ఫాల్స్ కాదు నికృష్టం అది. ఆత్మ కానిది అంటే అది నికృష్టమే. అబద్ధం అని చెప్పటం న్యాయం కాదు, అది చిన్న మాట, అది నికృష్టమే. ఎందుచేతనంటే అందులోంచి దుఃఖం పుట్టుకొస్తుంది. ప్రకృతిని పరిశోధించాలి, మన కళ్ళకి కనిపించేది పరిశోధించాలి అని అనుకుంటాము అనుకోండి, ప్రకృతిని పరిశోధించేవాడు, ప్రకృతి యొక్క మట్టాన్ని చూసినవాడు సైంటిస్ట్ అవుతాడు. అహంకారం యొక్క మట్టాన్ని, అహంకారం యొక్క మొదలుని చూసినవాడు జ్ఞాని అవుతాడు. సైంటిస్టు అప్సెట్ అవుతున్నాడు, కానీ జ్ఞాని మాత్రం ఈ లోకంలో దేనికీ అప్సెట్ అవ్వడు. ఎందుచేతనంటే తన అహంకారం

యొక్క మొదలు చూసాడు కాబట్టి వాడు శాంతిసముద్రంలో మునిగిపోతాడు. వాడు దేనికీ అప్సెట్ అవ్వటం అనే సమస్య లేదు.

మీరు ఎన్నో దేవాలయాల దగ్గరకి వెళ్ళారు, ఏ దేవుడైనా మీకు బోధ చేసాడా? ఆత్మ గురించి నిరంతరము ఎవడైతే బోధ చేస్తున్నాడో వాడే గురువు. వాడే మనిషిలో ఉన్న అజ్ఞానాన్ని బయటకు తీసుకొనిరాగలడు. అందుచేత గురువు ఉత్తముడు. శిష్యుడిలో ఉన్న అజ్ఞానాన్ని వాడే పోగొట్టగల సమర్థుడు. అందుచేత గురువుకి ప్రథమస్థానం ఇచ్చి ఆచార్యుల వారు మాట్లాడుతున్నారు. సర్వసాధారణంగా జ్ఞానాన్ని వెలుగుతోటి పోలుస్తారు అజ్ఞానాన్ని చీకటితోటి పోలుస్తారు. ఈ అజ్ఞానం మన లోపల గుణాల రూపంలో ఉంది. ఈ గుణాలు పెద్ద పెద్ద రాళ్ళు, బండరాళ్ళు ఇవి. ఈ రాళ్ళని ఎవడు బయటకు లాగగలడు? అది ఒక గురువుకే సాధ్యం. అజ్ఞానం, అజ్ఞానం అని ఒక పాట కింద పాడకూడదు. అజ్ఞానం ఎలా ఉంది? మనలో గుణాలరూపంలో ఉంది. ఈ గుణాలు బయటకు వస్తే అజ్ఞానం బయటకు వచ్చినట్లే. అయితే ఈ గుణాలు మనకి ఎవరు ఇచ్చారు? భగవంతుడు ఇచ్చాడా? భగవంతుడు ఇస్తే అందరికి సమానం అయిన గుణాలు ఇవ్వాలి, కానీ మరి ఈ గుణాలు కూడా రకరకాలుగా ఉన్నాయి కదా. ఒకటి జ్ఞాపకం ఉంచుకోండి, ఇటువంటి దేహాలలో మనం ఉండగా, ఏదో ఒక లోకంలో ఉండగా మనం సంపాదించుకున్నవే ఈ గుణాలు. ఇవి బాగా సుఖపెడతాయి అని ఒకప్పుడు మనం అనుకున్నాము. ఈ గుణాలు సుఖపడతాయేమో అనుకొని అలవాటు చేసుకొన్నాము. కానీ ఇప్పుడు దుఃఖాన్ని తీసుకొని వస్తున్నాయి కాబట్టి పోగొట్టుకోవడానికి ప్రయత్నం చెయ్యాలి. అమ్మగారు ఒక ప్రశ్న అడిగారు. ఈశ్వరుడికి పక్షపాతం లేదు కదా మనుష్యులు ఇన్ని రకాల గుణాలతో ఉన్నారు ఏమిటి అని? అసలు ఈశ్వరుడికి దీనికి సంబంధంలేదు. అనవసరంగా మధ్యన ఈశ్వరుడిని తెచ్చిపెట్టకండి. గుణాల గురించి మాట్లాడుతూ ఆ అమ్మగారు దేవుడు గొడవ ఎత్తారు. దేవుడు ఇన్ని గుణాలుగా ఇన్ని రకాలుగా ఈ సృష్టి ఎందుకు చేసాడు అని. మీరు ఒక విషయం అర్థం చేసుకోండి, కరెక్ట్ డయాగ్నోసిస్ ఉండాలి అసలు. తరువాత రోగం తగ్గుతుందో తగ్గదో, రోగనిరోధక శక్తిని బట్టి కొంతమందికి త్వరగా తగ్గవచ్చు, కొంతమందికి లేటు అవ్వవచ్చు. అంటే మానవుడు చెయ్యవలసిన డ్యూటీ చెయ్యాలి. ఇప్పుడు మనల్ని ఏ గుణాలు అయితే దుఃఖపెడుతున్నాయో అవి మనకు ఈశ్వరుడు ఇవ్వలేదు. ఈశ్వరుడికి ఎట్టి సంబంధము లేదు. ఈ గుణాలు ఇతర దేహాలలో ఉండగా ఇతర లోకాలలో ఉండగా, ఈ గుణాలు మనల్ని సుఖపెడతాయి అని మనం ఊహించుకొని మన అజ్ఞానము వలన





ఒకమాట మీ హృదయంలో దాచుకోండి, అసలు వివేకం లేని మనిషికి దారి కనపడదు. మీరు గమ్యస్థానానికి వెళ్ళటం, వెళ్ళకపోవటం అది వదిలేయండి. మనలో వివేకం లేకపోతే అసలు దారే కనబడదు. మీరు చేసే పూజల వల్ల, వ్రతాల వల్ల, ఉపవాసాల వల్ల వివేకం కలగకపోతే ఏమీ ప్రయోజనంలేదు. వివేకం కలగాలి. మీకు ఎప్పుడైతే వివేకం కలిగిందో లోపల ఉన్న బలహీనతలు అన్నీ బయటకి వచ్చేస్తాయి. జ్వరం తగ్గాక మీరు ఆకలికి మందు పుచ్చుకోనక్కరలేదు, సహజంగా నాచురల్‌గా మీకు ఆకలి పుడుతుంది. అదేవిధంగా ఎప్పుడైతే మీలో వివేకం కలుగుతోందో, దానికి గుర్తు ఏమిటంటే, మీలో ఉన్న అనవసరమైన గొడవలు అన్నీ కూడా బయటకి వచ్చేస్తాయి. మన దొడ్డిలో ఉన్న అనవసరమైన గడ్డిని కొయ్యటానికి కొడవలి ఏవిధంగా అయితే ఉపయోగపడుతోందో, మన బుర్రలో ఉన్న అనవసరపు గొడవలు బయటకి లాగటానికి, కోసి బయట పారేయటానికి వివేకం అలా ఉపయోగపడుతుంది. వివేకం కొడవలి లాంటిది. వివేకం అనే కొడవలి లేకపోతే అనవసరపు గొడవలు బుర్రలో నుంచి బయటికి రావు. అందుచేత భగవంతుడిని మీరు వివేకం ప్రసాదించమని ప్రార్థించాలి. ఎందుచేతనంటే వివేకం ఎప్పుడైతే కలిగిందో, మీకు దారి కనిపిస్తుంది. మీరు వివేకాన్ని విడిచిపెట్టి దేనికోసం భగవంతుడిని ప్రార్థించినప్పటికీ అది అనిత్యానికి, అశాశ్వతానికి దారి తీస్తుంది. మీరు భగవంతుడిని తెలుసుకోవాలంటే, ఆత్మని తెలుసుకోవాలంటే ఇప్పుడు మీ చేతిలో ఒక ఆయుధం ఉండాలి. మీరు కృషి చేసి సాధన చేసి సంపాదించవలసిన ఆయుధం ఏమిటి అంటే అది వివేకం. మీరు ఇంట్లో కూరగాయలు కోసుకోవటానికి కత్తిపీట ఎంత అవసరమో, ఆత్మని తెలుసుకోవటం కోసం వివేకం అంత అవసరం.

సోదర మహాశయులారా! కొంతమంది మనుషులతోటి స్నేహంవల్ల అమృతం వస్తే, కొంతమంది స్నేహం వల్ల విషం వస్తుంది. కొన్ని రకాల మనుషులతోటి స్నేహాలు చేస్తే, మనకి తెలియకుండా మన లోపల విషం ప్రవేశిస్తుంది. స్నేహాలదేముంది, ఎవరితోనైనా స్నేహాలు చెయ్యొచ్చు అని మీరు అనుకోవచ్చు. “బట్ ఇట్ ఈజ్ మియర్ పాయిజన్, ఇట్ ఈజ్ సెంట్ పెర్సంట్ పాయిజన్”. మీరు స్నేహాల విషయంలో, సహవాసాల విషయంలో, కనుక జాగ్రత్తగా లేకపోతే, మీకు కొత్త విషం వచ్చి మీ మనస్సులో ప్రవేశిస్తుంది. ఆ విషం ఈ శరీరాన్ని చంపదు. లోపల ఉన్న మంచి గుణాలను చంపేస్తుంది. దానికంటే ఎండ్రిన్ మంచిది, అది మీ శరీరాన్నే చంపుతుంది, కానీ లోపల మనస్సుని పాడు చెయ్యదు. కొంతమంది మనుషులతో మీరు స్నేహాలు చేస్తే మీ లోపల ఉన్నటువంటి సద్గుణాలని కూడా

అటువంటి వాసనలు ఎన్ని వున్నాయో మనకి తెలియదు.

రామకృష్ణ పరమహంసగారికి ఎవరైనా తినే పదార్థాలు తెస్తే, ఆయన తినకపోయినా వాళ్ళు భక్తితోటి తెచ్చారని అక్కడ పెట్టమనేవారు. అది మా మావయ్యకి పడదు ఎందుకు తెచ్చారు అని ఆయన మేనల్లుడు దెబ్బలాడుతూ ఉండేవాడు. వాడికెందుకు? ఊరుకోవచ్చు కదా! అప్పుడు రామకృష్ణుడు “మాతా, నాకు ఈ వయస్సులో వీడిని అప్పచెప్పావేమిటి?” అనేవారట. వాడు వచ్చినవాళ్ళతో పేచీలు గొడవలు పెట్టేవాడు. ఆయన మేనల్లుడిని ఏమీ అనేవారు కాదట. నా తలకాయకి వీడిని చుట్టావేమిటి ఈ టైములో అని దుర్గను ప్రార్థించేవారు. అదీ మహాత్ముల యొక్క లక్షణం. మహాత్ములు ఎలా తీసుకుంటారంటే, వారి మేనల్లుడు అనే మాటలని కూడా, ఒకవేళ మనలో ఏమైనా దోషాలు ఉంటే వాటిని బయటకి లాగటానికి ఉపయోగపడతాయని ఈశ్వరుడు ఈ పన్నాగం పన్నాడేమో అనుకొంటాడు. అది మహాత్ముడి యొక్క లక్షణం. దేనినీ నెగిటివ్‌గా తీసుకోడు, జీవితంలో ప్రతీదీ పాజిటివ్‌గా తీసుకుంటాడు. అది గ్రేట్ మేన్ యొక్క లక్షణం. ఒకటి జ్ఞాపకం ఉంచుకోండి, మాట కూడా అహంకారమే. మనం ఇక్కడ కూర్చుని ఏదో మాట్లాడుకొంటు న్నాము అనుకోండి, పక్కవాడికి ఆ సబ్జక్టు గురించి ఎంతోకొంత తెలుసుననుకోండి, మనం మాట్లాడుకొంటూ ఉంటే వాడూ కలుగ చేసుకొంటాడు. అంటే నాకూ తెలుసు సుమా, నాకు తెలియదు అనుకొంటున్నారేమో అని వాడూ మాట్లాడతాడు. వాడి లోపలఉన్న అహంకారం ఊరుకోదు, కూర్చోదు, లేచి నోట్లోకి వచ్చేస్తుంది. మీరెక్కడైనా చూడండి, ఇద్దరు కూర్చుని మాట్లాడుకుంటూ వుంటే, పక్కవాడు వాళ్ళిద్దరూ ఏదో మాట్లాడుకుంటున్నారు మనకెందుకని మౌనంగా ఉండవచ్చు కదా! వాడిని అడగకుండా, వాడిని కదపక్కరలేకుండా వాడూ మాట్లాడటం మొదలుపెడతాడు. అంటే మీరు మాట్లాడుకునే గొడవ నాకు కూడా తెలుసు అని. అది కూడా అహంకారమే.

ఏదైనా ఒక విషయం తెలుసుకోవడానికి భగవంతుడు చెప్పిన మాట మనకి ప్రమాణం కానీ, మన ఇంద్రియాలు మన మనస్సు మనకి ప్రమాణం కాదు. భగవంతుడు చెప్పిన మాటే ప్రమాణం. భగవంతుడు చెప్పిన మాటను మీ మనస్సు అంగీకరించటం లేదనుకోండి, భగవంతుడు చెప్పిన మాటలో దోషం ఉన్నట్టు కాదు, మీ మనస్సులో దోషం ఉంది కాబట్టి అది మీకు తెలియటం లేదు. మీరు భగవద్గీత చదువుకుంటున్నారు అనుకోండి, గీతలో భగవంతుడు చెప్పిన మాటలను మీ మనస్సు అందుకోవటం లేదు అనుకోండి, ఇష్టపడటంలేదు అనుకోండి, అంటే మీ మనస్సులో ఏదో దోషం ఉన్నట్టు గుర్తు.





వాటిని పోగుచేసుకున్నాము. ఆ గుణాలు ఇప్పుడు దుఃఖాన్ని తీసుకొని వస్తున్నాయి. దుఃఖాన్ని తీసుకొని వస్తుంటే మళ్ళీ పోగొట్టుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇదే సాధన. ఏ గుణం అయితే ఇప్పుడు మిమ్మల్ని బాధపెడుతోందో ఆ గుణాన్ని మరొక దేహంలో, మరొక లోకంలో, బాగా ఇష్టంతోటి ప్రీతితోటి ఆప్యాయతతోటి మనమే పోగుచేసుకున్నాము సుమా అని మీకు తెలియాలి. దీనికి ఈశ్వరుడికి ఎట్టి సంబంధము లేదు అయితే ఇప్పుడు కూడా ఏ గుణాలు అయితే మనం చాలా బాగున్నాయి అనుకుంటున్నామో, మళ్ళీ ఈ గుణాలని రాబోయే జన్మలలో పోగొట్టుకోవాలి అని గుర్తుపెట్టుకోండి. ఒక గోతిలోనుంచి గట్టెక్కుతున్నాము, మరో గోతిలో దిగుతున్నాము. ఆత్మ ఒకటే సత్యము, మిగతావి అన్నీ గోతులే. ఒక గోతిలో నుంచి గట్టెక్కుతున్నాము, ఆ గొయ్యి బాగాలేదు ఈ గొయ్యి బాగుంటుందేమో అని మరో గొయ్యిలో దిగుతున్నాము. అలా కొన్ని గుణాలని వదిలెయ్యటానికి ప్రయత్నం చేస్తున్నాము, కొన్ని గుణాలని సంపాదించటానికి ప్రయత్నం చేస్తున్నాము. మనం ఏ గుణాలని అయితే సంపాదించటానికి ప్రయత్నం చేస్తున్నామో అవి కూడా దుఃఖాన్ని తీసుకొనివస్తాయి. అది మనకి తెలియటంలేదు. మీరు ఆత్మను తప్పించి దేనికోసము ప్రయత్నము చేసినా అది తప్పనిసరిగా దుఃఖాన్ని తీసుకొనివస్తుంది. అబద్ధం ఎప్పుడూ కూడా దుఃఖాన్ని తీసుకొనివస్తుంది.

మీ అనుభవంలో చెప్పండి, మన కళ్ళకి కనిపించే ఈ లోకంలో, మన చెవులతోటి వింటున్న ఈ లోకంలో మార్పు లేనిది ఏదన్నా ఉందా? మీ ఇంటి దగ్గర గొడవలు కానీ, ఊరిలో గొడవలు కానీ, ప్రపంచములో గొడవలు కానీ, దేశంలో గొడవలు కానీ, ప్రపంచములో ఉన్న వస్తువులు కానీ మార్పు లేకుండా ఈ ప్రకృతిలో ఏదన్నా ఉందా? ప్రతీదీ మారిపోతూనే ఉంది, ఈ లోకంలో ప్రతీదీ మారిపోతుంది. రోజు రోజూ మారిపోతుంటే అది నిజం ఎలా అవుతుంది? మారిపోయేది నిజం అవుతుందా? అబద్ధం అవుతుందా? అబద్ధం అవుతుంది. మారని వస్తువు ఏదైనా మీ అనుభవంలో ఉంటే చెప్పండి. ఇదంతా అబద్ధం అని మన అనుభవంలో తెలుస్తుంది. ప్రకృతిలో మార్పు లేకుండా ఏదైనా ఉందా అసలు? మనం ఇంత సాధనలు చేసి, ఇంత కష్టపడి మనం చేసేది ఏంటి? ఏ వస్తువు అయితే మారిపోతోందో దానిని పట్టుకుంటున్నాము. అది మారిపోతుంది, మనల్ని ముంచేస్తుంది! ఇప్పుడు మనం కష్టపడి దేనిని సంపాదిస్తున్నాము? ఏ వస్తువు అయితే మారిపోతోందో దానిని అచీవ్ చేయటం కోసం ప్రయత్నం చేసి దానిని పట్టుకుంటున్నాము. అది ఎలాగూ మారిపోతుంది, మనల్ని ముంచేస్తుంది. మారని వస్తువు, శాశ్వతంగా ఉండే వస్తువు. ఈ లోకంలో ఏదైనా ఉందా?

మనకి ఈ లోకం అంటే చాలా ఇష్టం. ఈ లోకం కళ్ళకి కనపడుతుంది, చెవులకి

వినపడుతుంది, అందరికీ ఇష్టమే ఈ ప్రపంచం అంటే. భగవంతుడు దీనిని గీతలో ఏమన్నాడు అంటే, దుఃఖాలయం అన్నాడు. ఈ లోకానికి భగవంతుడు పెట్టిన పేరు దుఃఖాలయం. ఈ ప్రపంచం ఏం తీసుకువస్తుంది? దుఃఖాన్ని తీసుకువస్తుంది. ప్రపంచం దేవాలయం కాదు. ఇది దుఃఖాలయం. ఈ ఆలయానికి రెండు తోకలు తగిలించాడు. రెండు తోకలు ఏమిటంటే అనిత్యం, అశాశ్వతం. ఈ లోకం అనిత్యం అంటే నిత్యమైనది కాదు. అశాశ్వతం, శాశ్వతం అయినది కాదు. ఈ లోకానికి సంబంధించిన విషయాలలో దేనిగురించి అయినా మీకు కొంత సంతోషం కలుగుతూవుంటే మళ్ళీ దానిని విడిపించుకోవటం కోసం కొన్ని వందల జన్మలు సాధన చెయ్యాలి. మనకున్న అధికారం వలన కానీ, మనకున్న ధనం వలన కానీ, లేకపోతే మనకున్న చదువు వలన కానీ, మనకున్న కీర్తి వలనకానీ, ఈ లోకానికి సంబంధించిన సంపదలో మనకి ఏమి ఉన్నప్పటికీ, దాని వలన మనం సంతోషాన్ని పొందుతుంటే, మళ్ళీ సాధన చేసి దానిని పోగొట్టుకోవటానికి కొన్నివేల జన్మలు పడతాయి. మీ దగ్గర డబ్బు ఉంటే సహజంగా సంతోషం వస్తుంది, డబ్బు పోయింది అనుకోండి దుఃఖం వచ్చేస్తుంది. మీకు డబ్బు ఉన్నప్పుడు దానివల్ల సంతోషం రాకపోతే, డబ్బు పోయినా దుఃఖం రాదు. మీకు డబ్బు ఉన్నప్పుడు దానివలన సంతోషం వస్తుంది కాబట్టి, డబ్బు పోయినప్పుడు దుఃఖం సహజంగానే వచ్చేస్తుంది.

నేను చెప్పే మాటలకి మీరు కంగారు పడకండి. నా మాటలు విని నన్ను అపార్థం చేసుకోకండి. ఈ దేవుళ్ళ గొడవ కూడా ఇదొక పెద్ద అడివి. ఒక్కో బుర్రకి ఒక్కో దేవుడు - నాకో దేవుడు, మీకో దేవుడు, వీళ్ళకో దేవుడు - ప్రాణాలు తీసేస్తున్నారు! ఒకో బుర్రకి ఒకో దేవుడిని పెట్టుకోవటం, అంతే అక్కడికి ఆగిపోవటం! పోనీ ఆ దేవుడు నిజమా? కాదు ఆత్మే నిజం. రామకృష్ణ పరమహంసగారు చెప్పారు, హిందూ మతం, క్రైస్తవ మతం, ఇలాగ నాలుగు మతాలే కాదు ఈ ప్రపంచంలో బుర్రకో మతం ఉంది అన్నారు. ఇంట్లో నలుగురు ఉంటే, నలుగురివీ నాలుగు మతాలు. కోడలిది ఒక మతం, కొడుకుది ఒక మతం, కూతురిది ఒక మతం, అల్లుడిది ఒక మతం, మొగుడిది ఒక మతం, పెళ్ళానిది ఒక మతం! బుర్రకో దేవుడు, బుర్రకో మతం. ఇంక మనకి నిజం ఎలా తెలుస్తుంది?

మీరు ఎవరిమీద ద్వేషం పెట్టుకోవద్దు. ఎందుచేతనంటే మీ ద్వేషం మిమ్మల్ని బంధిస్తుంది. మనం తల్లి గర్భంలోనుంచి బయటకి వచ్చినప్పుడు ఒక వంద వాసనలతోటి వస్తే, మరణించేటప్పుడు ఒక తొంభై వాసనలతో మరణిస్తే మన జీవితంలో సక్సెస్ అయినట్టే. అయితే మనం జన్మించినప్పుడు వంద వాసనలతో వస్తే (అరవై ఏళ్ళు డబ్బై ఏళ్ళు ఈ లోకంలో





ట్రైనింగులో ఉంటాము కదా) మరణించేటప్పుడు ఇంకో ఇరవై వాసనలు కలుపుకొని బయటకి వెళ్తున్నాము. అంటే బంధంలోకి వెళ్ళిపోతున్నామా? మోక్షంలోకి వస్తున్నామా? మీరు నెమ్మదిగా నడిచినా ఫరవాలేదు, రైలు మీద విమానం మీద వెళ్ళిపోనక్కరలేదు. అసలు మీరు వెళ్ళే డెస్టినేషన్, కరెక్ట్ పాత్ అవునా కాదా? మీరు ప్రయాణం చేసే రోడ్డు గమ్యస్థానానికి చేర్చే రోడ్డు అవునా కాదా? అది చూసుకోండి. ఒక వ్యక్తి మీద కానీ, ఒక వస్తువు మీద కానీ మీరు ద్వేషం పెట్టుకోవద్దు. సాధ్యమైనంత వరకు మీరు ఉదాసీనంగా జీవించండి. ఏ విషయానికి రియాక్ట్ అవ్వవద్దు, అప్సెట్ అవ్వవద్దు. మనం ఆత్మని తెలుసుకోవటానికి సాధన చెయ్యనక్కరలేదు. మనం కల్పించుకొన్నవి వదిలేయటానికి సాధన చెయ్యాలి. ఇక్కడొక దీపం వెలిగించి దానిపైన ఒక కుండ మూత వేస్తే వెలుతురు కనబడదు. వెలుతురు లోపల ఉంది, కుండ తీసేస్తే వెలుతురు కనబడుతుంది. అలాగే ఆత్మని మనం కల్పించుకొన్న విషయాలతోటి మూసేసి ఉంచాము. ఆ కుండని బయటికి తీసేస్తే ఇంకేమీ లేదు. కొత్తగా దీపం ఏమీ వెలిగించనక్కరలేదు. పైన ఉన్న కుండని తీసేయండి.

సాధన సాధన అంటే మనం పోగుచేసుకున్న వాటిని మనం కల్పించుకున్న వాటిని విడిచిపెట్టటమే సాధన. ములక్కాడలు తింటే నరకానికి వెళ్ళిపోతాము అని భయం ఉండేది భగవాన్ తల్లికి, ములక్కాడలు అంటే ఇష్టం లేకపోతే తప్పేమీ లేదు, ఉదాసీనంగా ఉండాలి. ఆవిడకి ఇష్టం లేకపోతే, పడకపోతే ఆవిడ మానేయవచ్చు. ములక్కాడ మీద అంత అయిష్టం పెట్టేసుకొంది ఆవిడ, అది కూడా బంధిస్తుంది. ఎవరైనా భగవానుకి రెండు ములక్కాడలు వండుకోమని ఇస్తే, వాటిని చేతితో పట్టుకొని "ఓ ములక్కాడా నువ్వు మా అమ్మ మోక్షానికి వెళ్ళకుండా అడ్డు వస్తావా" అనేవారు వాళ్ళ అమ్మకి వినపడేలాగ. నువ్వు మా అమ్మ మోక్షానికి అడ్డు రాకు అనేవారు. అంటే ఇక్కడ ఆవిడకి ఆ వాసన పోగొట్టటంకోసం. ఆవిడకి ఆ భయం ఎలా వచ్చిందో మరి, అది కూడా అడ్డు అని భగవాన్‌కి తెలుసు. ఎవరైనా వంకాయలు, ఇంకేమైనా కూరలు తెచ్చి భగవాన్ దగ్గర పెడితే, ఇవి ఎక్కడినుంచి తెచ్చారు, ఏ తోటలో నుంచి తెచ్చారు అని ఆరాలు అడిగేదట భగవాన్ తల్లి. అప్పుడు భగవాన్ ఒక మాట అనేవారు "అవి ఈ ప్రపంచంలో ఏ తోటలో కాసినా, మనవి కాబట్టి మన దగ్గరకు వచ్చాయి. మనవి కాకపోతే అసలు మన దగ్గరకు రానే రాదు. ఆ వంకాయ మనది కాబట్టి ఆ తోటగల ఆసామికి మనకి ఇవ్వాలని బుద్ధి పుట్టింది, అందరి వంగతోటలలోని కాయలు ఇక్కడికి వస్తున్నాయా? అందుచేత సృష్టిలో ఎక్కడ కాసినా, అవి మన దగ్గరకి వస్తే అది మనదిగానే లెక్క" అనేవారు భగవాన్. ములక్కాడలే వాళ్ళ అమ్మని బంధించే స్థితి ఉంటే,

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు

With malice to none, Charity even unasked, and help to all creatures in thought, word and deeds, is the pious nature of good men, always.

**- Mahabharatha**

## దీపావళి

ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసంలో ఆనందోత్సాహాలతో దీపావళి పండుగను జరుపుకుంటాం! దీపావళి మన లక్ష్యాన్ని, గమ్యాన్ని గుర్తుచేసే పండుగ. దీపకాంతి అందరికీ సౌఖ్యాన్ని, సంతోషాన్ని ఇస్తుంది. సద్గురువును అసత్తు నుండి సత్తునకు, చీకటి నుండి వెలుతురులోకి, మృత్యువునుండి అమృతత్త్వములోకి, నడిపించమని ప్రార్థించాలి. మానవ జీవితానికి, దీప ప్రకాశానికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. అజ్ఞానాన్ని చీకటితోనూ, జ్ఞానాన్ని ప్రకాశంతోనూ పోలుస్తారు. జ్ఞానం అంటే పరమాత్మే! బాహ్యమైన చీకటిని సూర్యుడు, చంద్రుడు మరియు దీపకాంతి పోగొడితే, లోపల ఉన్న అజ్ఞానం అనే చీకటిని, హృదయంలో గురురూపంలో ఉన్న ఆత్మ ప్రకాశం పోగొడుతుంది. అహంకారం యొక్క మూలంలో మహాచైతన్యం, మహావెలుగు ఉంది. భగవాన్ శ్రీ రమణమహర్షి దీపావళి గురించి ఈ విధంగా చెప్పారు. “శరీరం - నేను అనే అభిమానం ఉన్నవాడే నరకుడు. శరీరం నేను అనెడి అభిమానమే నరకము. దేహాభిమానం ఉన్నవాడు లౌకికంగా ఎంత గొప్పవాడైనా అతని జీవితం నరకమే కాబట్టి, దేహము - నేను అను తలంపును నిర్మూలించి, తాను తానుగా ప్రకాశించుటయే దీపావళి. నరకమగు శరీరమును నేను అనువాడు నరకమునకు రాజు. ఆ నరకుడు ఎవరు? అని విచారణ చేసి జ్ఞానదృష్టిచే నరకుని వధించువాడే నారాయణుడు. నరకచతుర్దశి అను సుదినం అదే”. ప్రతి జీవియందు అంతర్యామిగా, స్వయం జ్యోతి స్వరూపమై, సర్వసాక్షియై, ప్రకాశించు పరమాత్మ స్వరూపమును ‘తాను’గా ‘నేను’గా అనుభవైకవేద్యం చేసుకొనుటయే ఈ మానవ జీవిత గమ్యం. అందులకు గురుకృపయే అత్యంత కీలకం. ఎవరైనా చిత్తశుద్ధి అను గేటు ద్వారానే అమృతానుభవం పొందాలి. చిత్తశుద్ధిని సాధించాలంటే తలంపు, మాట, చేత, ఒకటిగా ఉండాలి.

(ది. 19-10-2017 దీపావళి సందర్భంగా)

ఓం తత్ సత్

**- చావలి సూర్యనారాయణమూర్తి, అమలాపురం, సెల్ : 9963195064**

## అజ్ఞానం లేదని తెలుసుకోవటమే ధ్యానం

మన స్వస్వరూపమైన ఆత్మపై మనలోని అనర్ఘమణిపైన మనకు మనమే మన స్వహస్తాలతోటే స్వయంగా ముసుగును కప్పి మనకు మనమే పరమ దరిద్రులుగా దుఃఖితులుగా, దీనులుగా చేసుకొన్నాము. ఎమిర్సన్ “ప్రతీ మానవుడు అజ్ఞాన వేషంలో నటిస్తున్న దేవుడే” అని నిర్వచించాడు. మన ఆధ్యాత్మిక అభివృద్ధి యొక్క ద్వితీయ స్థితిలోనే మనం ఆత్మ వంచకులుగాక సజీవ విశ్వాసంతో నేను సత్యాన్ని తెలుసుకొంటాను అని ప్రవర్తిస్తే నిరంతరం గురువు యొక్క వీక్షణం క్రింద జీవించగలము. ఆయన ఏలుబడిక్రింద తాను సుఖపడుతున్నట్లు సంభావించాలి. అప్పడే ఆ దివ్యానుభూతిని పొందగలం. బుద్ధుడు “నా మాటలు శ్రద్ధగా వినండి నా మీద గౌరవాన్ని ప్రక్కన పెట్టండి నా మాటలు పరీక్ష పెట్టి చూడండి నేను మార్గదర్శిని మాత్రమే. తన చేతికి వచ్చిన బంగారం నకిలీదా, సరియైనదా అని స్వర్ణకారుడు దాన్ని కొలిమిలో కాల్చి పరీక్షించేవిధంగా మీ అనుభవమనే కొలిమిలో నా మాటలు పరీక్షచేసి నిలబడితే తీసుకోండి లేదంటే విసిరేయండి” అన్నారు. అలాగే ఏ గ్రంథాన్ని పరిశీలించినా ఏ గురువు చెప్పే బోధల్లో మన గురువు చెప్పే బోధలో ఇది ఎలా ఇమిడి ఉంది అని గ్రహించాలి. లేదా వదిలివేయాలి. పేచీలు ఉండకూడదు. బంధం తెచ్చేది మోక్షం తెచ్చేది మనస్సే. మాయ అంతా మనస్సులోనే ఉంది. శ్రీనాన్నగారు “వ్యక్తిభావన నశించిన చోట అఖండభావన తక్షణం నీకు వ్యక్తమౌతుంది. సహనంగా మీరు జీవిస్తే భౌతికంగాను ఆధ్యాత్మికంగాను మీరు అభివృద్ధిలోకి వస్తారు” అన్నారు. ఒక చిన్నబాలుడు తండ్రి చేయిపట్టుకొని ‘తీర్థం’ చూడటానికి వెళ్ళాడు, రంగు రంగుల బొమ్మలు, రంగుల రాట్నాలు, రుచికరమైన తినుబండారాలను అమ్మే దుకాణాలు చూచి కొన్ని తింటూ జనసమర్ధంలో తండ్రి చేయి వదిలి ఏదో వింత చూచాడు, తప్పిపోయాడు. తండ్రి లేడని గోల ఏడుపు. తండ్రి చేయి పట్టుకొన్నప్పడు అన్నీ ఆహ్లాదాలే నోరూరించే పదార్థాలు అన్నీ అక్కడే ఉన్నాయి చేయి విడిచిపెట్టినప్పడు వాటి ప్రభావం ఏమీ పని చెయ్యలేదు. అలాగే గురువుపై దృష్టి ఉంటేనే సుఖం, శాంతి పొందగలము వారు మన స్వస్వరూపమై పరమాత్మ పట్ల భక్తి ప్రేమ కలిగిస్తారు. నిజం చెప్పాలంటే మన అందరి దగ్గరా ఎనలేని రత్నాలమూట ఉంది కాని చిత్రమేమిటి అంటే ఆ మూటను విప్పటంచేతకావటంలేదు. ఎప్పడూ బీదవానిలా ఏడుస్తూ ప్రకృతిలో పడి బాలుడిగా అలమటిస్తున్నాము. పరమేశ్వరుడైనగువు దారిని తప్పిపోతున్నాము. అజ్ఞానం వెనకాలే జ్ఞానం దాగి ఉంది. అజ్ఞానం తనను తాను రక్షించుకుంటూ మిత్రుడిగా కనిపించినా శత్రువుతో సమానం. మనకు మనమే జ్ఞానంగా వ్యక్తం కావాలి. దానికి శుద్ధంగా ఉండాలి, అబద్ధాలు ఆడేవాళ్ళ దగ్గర, కల్లబొల్లి కబుర్లు, నిందావాక్యాలు పలికేవారి దగ్గర, సంస్కారహీనమైన మాటలు పలుకులు వినకూడదు. సంయమనం లేని హీనమైన మాటలతో నిందించేవారిని వెటకారాలతో, వగరుమోతు మాటలు, ఇంద్రియాలతో తప్పడు ప్రకటనలు చేసేవానికి ఆమడదూరంలో ఉండాలి లేకపోతే ఆ కుసంస్కారాలు క్రమంగా మనకు అంటుకొంటాయి. దీనివల్ల సత్యం నేననే భావనకు దూరమౌతాము. అది చిల్లు కుండలో పోసిన పాలలా మన సాధన తయ్యారౌతుంది. గురు వాక్యంలో జీవిస్తే జాగరూకతతో సత్యం తెలిసి శాంతిగా, సుఖంగా ఉంటాము.

**- సాగిరాజు రామకృష్ణంరాజు, అర్థవరం, సెల్ : 9491968966**

Vol : 23 Issue : 02
05-10-2017